# ప్రేమకు అర్థం

లవ్లీ స్టోరీస్

దాదా హయాత్

విశాలాక్షి ఆరోజే టైపిస్టుగా ఉద్యోగంలో చేరి జాయినింగ్ రిపోర్టిచ్చింది. పోలియోతో చిన్నప్పుడే ఓ కాలు చిన్నదైపోవడం వల్ల వికలాంగుల కోటాలో ఆమెకు ఉద్యోగం వచ్చింది. ఆమె కాలీడ్చుకుంటూ ఆఫీసులో కొస్తుంటే స్టాఫ్‌లో కొందరు ఒకళ్ళనొకళ్ళు గిల్లుకుంటూ ఆమె కాలుకేసి సైగచేసి ఎగతాళిగా నవ్వుకున్నారు. అలా నవ్వుకున్నవాళ్ళే ఆమె చుట్టూ చేరి ఆమె పట్ల తమకెంతో సానుభూతి వున్నట్టు ప్రకటించుకున్నారు. వాళ్ళ మాటలన్నింటికీ ఆమె చిరునవ్వే సమాధానమైంది.

జాయినింగ్ రిపోర్టిచ్చిన కొద్ది సేపటికే ఆమెకు ఆఫీసరు గదిలోంచి పిలుపొచ్చింది.

“ఇదే మీకు మొదటి పోస్టింగ్ అనుకుంటాను?” అన్నాడు ఆఫీసర్ జయానంద్.

“యస్సర్,” అంది విశాలాక్షి.

“ఒక విషయం చెప్పండి. చిన్నప్పట్నుంచీ మీకు పోలియో కదా! ఆ లోపం మిమ్మల్ని ఎప్పుడైనా కుంగదీసిందా?”

“నో సర్. కుంగదీసివుంటే నేనీ వుద్యోగంలో చేరగలిగేదాన్నే కాదు. ఈ లోపం నాలో పట్టుదల పెంచింది”

జయానంద్ పెదవుల మీద చిరునవ్వు మెదిలింది.

“మీ నుంచి నేనాశించిన సమాధానం అదే. అదే పట్టుదలతో మీరీ ఆఫీసులో పని చేస్తారనుకుంటాను,” అన్నాడు.

“తప్పకుండా సర్.”

“ఒక్క విషయంలో మాత్రం మిమ్మల్ని ముందుగా హెచ్చరించదల్చుకున్నాను. నా అనుభవంలో కాళ్ళూ చేతులూ సక్రమంగా వున్నవాళ్ళకంటే వికలాంగులే బాగా పనిచేయడం చూశాను. అంతా సక్రమంగా వున్నవాళ్ళలోనే బద్ధకస్తులెక్కువ. ఈ కాళ్ళూ చేతులూ మనకున్నవి పని చేయడం కోసమేనన్న యదార్థం చాలా మంది గుర్తించరు. ఏ పనీ చేయకుండా కులాసాగా కాలం గడపాలని చూస్తారు. అలాంటివాళ్ళు అటు సమాజానికీ ఇటు తమకూ పనికి రాకుండా పోతారు. దేశానికి కూడా గుదిబండల్లా తయారవుతారు. నిజానికి చేతులూ కాళ్ళూ సక్రమంగా వుండి కూడా వాటి చేత పని చేయించని వాళ్ళే అసలైన వికలాంగులు. ఎందుకు చెబుతున్నానంటే ఏ పనీ చేయక పోయినా తిని కూర్చోలేక ఎదుటి వాళ్ళ అంగ వైకల్యాన్ని ఎద్దేవా చేసేవాళ్ళు చాలామందే వుంటారు. అలాంటి అజ్ఞానులు ఈ ఆఫీసులో కూడా మీకు ఎదురు కావచ్చు. వాళ్ళనే మాటల్ని మీరు పట్టించుకోకుండా మీ పని మీరు చేసుకుపోవలసి వుంటుంది,” చెప్పాడతను.

విశాలాక్షి నవ్వింది.

“ఆ విషయంలో నాకెలాంటి చింత లేదు సర్. నిజానికి అలాంటివాళ్ళే ఈ లోకంలో చాలా మంది వున్నారు. మీరన్నట్టు ఏ పనీ చేయక పోయినా అన్ని అవయవాలూ సక్రమంగా వున్నందుకు తాము ఉన్నతులని భావించుకునే అప్రయోజకులు మాలాంటి వికలాంగుల్ని ఎగతాళి చేయవచ్చు. అలాంటి వాళ్ళని సీరియస్‌గా నేనెప్పుడూ తీసుకోను,” అంది.

“థట్స్ గ్రేట్! అయితే మీరు చాలా ధైర్యం గలవారన్నమాటే! అన్నట్టు, మా స్టాఫ్‌లో మీ అంగవైకల్యాన్ని సరైన సానుభూతితో అర్థం చేసుకోగల మనిషి ఒకతను వున్నాడు. అతని పేరు దినకర్. అతనూ మీలా వికలాంగుడే. యాక్సిడెంటులో రెండు కాళ్ళు పోగొట్టుకున్నాడు. ఈ రోజుకు మీరు చేయాల్సిన పని అతనే అప్పజెపుతాడు. ఏమైనా తెలియకపోతే సెక్షన్ సూపర్నెంటుని కూడా మీరు అడగవచ్చు. ఒకే? విష్ యూ గుడ్‌లక్ ఇన్ ది ఆఫీస్.”

విశాలాక్షి అక్కడ్నించి నేరుగా సెక్షన్‌కెళ్ళి దినకర్‌ని పరిచయం చేసుకుంది.

“హాలో, హౌ డూ యూ డూ! వెల్‌కం టు ది ఆఫీస్. మీకు పని అప్పజెప్పమని బాస్ ఆర్డరు వేశారు. ఈ పేపర్లు వెంటనే టైప్ చేయాలి. ఈ ఆఫీసులో టైపింగ్ వర్కు చాలానే వుంటుంది సుమండీ! మీరు నన్ను చూసి విసుక్కోకూడదు,” అన్నాడతను నవ్వుతూ.

“భలేవారే! మీరే చూస్తారుగా,” అంటూ అతనిచ్చిన కాగితాలు తీసుకెళ్ళి చకచకా టైపు చేసుకొచ్చిందామె.

“అరె! చాలా త్వరగా టైప్ చేశారే! తప్పులుగానీ వుండవు గదా?” అంటూ ఆమె టైప్ చేసిన కాగితాలన్నీ జాగ్రత్తగా చూశాడు దినకర్. “వెరీగుడ్! మీరు చాలా బాగా టైప్ చేస్తారు. తప్పులెల్లేవు సరికదా నేను మర్చిపోయిన చోట్ల కూడా కామాలూ ఫుల్‌స్టాపులూ సవ్యంగా వున్నాయి. మీలాంటి టైపిస్టే ఈ ఆఫీసుకి అవసరం,” అన్నాడు.

విశాలాక్షికి మనసులోనే చిన్న గర్వం లాంటిది కలిగింది. అదే సమయంలో అతనిపట్ల అభిమానం కూడా ఏర్పడింది. దానికి రెండు కారణాలు. ఒకటి- అతనూ తనలాగే వికలాంగుడు. రెండు- చాలా మందికి ఎదుటివాళ్ళని న్యాయంగా మెచ్చుకోవడానికైనా మనస్కరించదు. ఏదో ఒక తప్పు చూపిం

చడానికి రంధ్రాన్వేషణ సాగిస్తూ వుంటారు. అలాంటిది ఇతను ఎదుటి మనిషిని హృదయపూర్వకంగా మెచ్చుకోగలి గాడంటే సంస్కారవంతుడే.

ఆ రోజు నుంచే దినకర్‌కీ విశాలాక్షికీ స్నేహం ఏర్పడిపోయింది. ఆమె రోజూ ఇంటి దగ్గర్నుంచి బస్సులో వస్తుంది. అతను తనలాంటి వికలాంగుల కోసం ప్రత్యేకంగా అన్ని కంట్రోళ్ళూ చేతుల దగ్గరే ఏర్పాటు చేసిన మూడు చక్రాల మోటార్ సైకిల్ మీద వస్తాడు. ఒక్కోసారి ఎప్పుడైనా ఆమె నడుస్తూ ఎదురైతే పక్క ట్రాలీలో కూర్చోబెట్టుకుని లిఫ్టిస్తాడు.

క్రమంగా ఒకరి కుటుంబ విషయాలు మరొకరికి చెప్పుకునేంతవరకూ ఎదిగింది వాళ్ళ స్నేహం.

విశాలాక్షి తండ్రి స్కూల్ టీచరుగా పనిచేసి రిటైరయ్యాడు. తల్లి లేదు. ఒక చెల్లెలు మాత్రమే వుంది. అన్నదమ్ములెవరూ లేరు.

విశాలాక్షికి చిన్నప్పుడే పోలియో సోకడం ఆమెకే కాదు, ఆమె చెల్లెలికి కూడా శాపంగా పరిణమించింది. విశాలాక్షిని పెళ్ళి చేసుకోవడానికి ఎవరూ రాకపోగా ఆమె చెల్లెల్ని పెళ్ళి చేసుకోవడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదు.


"మా నాన్నగారి దగ్గర కట్నమిచ్చి మా పెళ్ళిళ్ళు చేయగలిగినంత డబ్బు ఎప్పుడూ లేదు. దానికి తోడు నాకీ పోలియో ఒకటి. ఒకవేళ నాన్నగారి దగ్గర డబ్బుండినా ఆయనిచ్చే కట్నానికి ఆశపడి నన్ను చేసుకునేవాడు జీవితంలో సుఖపెడతాడన్న ఆశ నాకు లేదు. అందుకే పెళ్ళి గురించిన ఆలోచనే నాకెప్పుడూ రాలేదు. నా దృష్టిలో నాకు పెళ్లి కాకపోవడం అనేది పెద్ద సమస్య కాదు. అయితే మా నాన్న దృష్టిలో అది పెద్ద సమస్య. నాకో మేనత్త కొడుకున్నాడు. చెల్లెలి కొడుకు కాబట్టి నన్ను చేసుకుంటాడని మానాన్న ఆశపడ్డాడు," చెప్పిందామె.

"కానీ, మీ మేనత్త కొడుక్కి వికలాంగురాల్ని చేసుకోవడం ఇష్టం లేదు. అంతేగా?" అన్నాడు దినకర్.

"అతనికేమిటి, అసలు మా మేనత్తకే ఇష్టంలేదు. ఎంత అన్న కూతురైనతే మాత్రం చూస్తూ చూస్తూ పోలియో వున్నదాన్ని కొడుక్కి చేసుకుంటుందా? అయితే ఇందులో చిన్న తమాషా కూడా వుంది. మా నాన్న నా పెళ్ళి చేయలేకపోతున్నట్టే మా మేనత్త తన కొడుకు పెళ్ళి కూడా చేయలేకపోతోంది."

"అదేం?"

"మా మేనత్త కొడుక్కి బుద్ధితోపాటు మూతి కూడా వంకరే. తల్లిగారాబంతో ఎందుకూ కొరగాకుండా తయారయాడు. అలాంటి గ్రహానికి లక్షల కట్నం ఆశిస్తుంది మా మేనత్త. అంతకట్నం అతనికివ్వడానికి ఎవరూ ముందుకు రావడంలేదు. నాకో విషయం ఎప్పటికీ అర్థం కాదు. కట్నం రూపంలో లంచమిచ్చి నాలాంటి కుంటిదానికి పెళ్ళి చేశారంటే నేనర్థం చేసుకోగలను. కానీ, ఏ లోపమూ లేకుండా బంగారు బొమ్మలా వున్న నా చెల్లెలి పెళ్ళి చేయడానికి కూడా కట్నం ఎందుకివ్వాలి? కుందనపు బొమ్మా కావాలి, కోట్ల డబ్బూ కావాలి. ఒక్కోసారి తుపాకీ పట్టుకుని నాకీ మగజాతినంతా కాల్చిపారేయాలన్నంత కసివుడుతుంది."



ఈ కథ కోసం ప్రత్యేకంగా తీయించిన ఫోటో ఇది. ఫోటోగ్రాఫర్: వై.ఎస్.ఎన్. మూర్తి.

"అందులో నేను కూడా వున్నానా అండీ?"

"ఆహా! మీరలా ప్రవర్తిస్తే మిమ్మల్ని కూడా మాబ్ చేసి పారేస్తాను."

"అంత పని చేయొద్దులెండిగానీ, మీ చెల్లిలి సంగతి చెప్పండి. తను మీలా చదువుకోలేదా?" అడిగాడు దినకర్.

"ఎందుకు చదువుకోలేదు. ప్రస్తుతం బియ్యే ఫైనలియర్ ప్రైవేటుగా కట్టింది. అది కాక టైపింగ్ కూడా పాసయ్యింది. అయితే దానికి నాలా వికలాంగుల కోటాలో ఉద్యోగం రాదు. వస్తే మెరిట్ మీద రావాలి. లంచాలివ్వగలిగిన శక్తి మాకు లేదు. చూడాలి ఏం జరుగుతుందో," అంది విశాలాక్షి.

"ఏదైనా ప్రైవేటు కంపెనీలోనైనా జాబ్ దొరకదా?"

"అదే చూడాలి. మీకో విషయం చెప్పనా? నలభై వేలు కట్నమిస్తే మా చెల్లెల్ని పెళ్ళి చేసుకోవడానికి ఒకరు సిద్ధంగా వున్నారు."

"ఎవరు?"

"అదో పెద్ద కథ! క్లుప్తంగా చెప్పాలంటే ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్నుంచీ దాన్ని ప్రేమిస్తున్నానంటూ ఓ కుర్రాడు వెంటపడి తిరుగుతున్నాడు. పెళ్ళి చేసుకోవడానికి రెడీగా కూడా వున్నాడు. కట్నం దగ్గరే వచ్చింది చిక్కంతాను."

"అదేమిటి! ప్రేమించినవాడికి కట్నం దేనికి?"

"కట్నం అతనిక్కాదట! అతని తల్లిదండ్రులకట! ఎవరో తమవాడికి యాభైవేలు కట్నం ఇవ్వడానికి వచ్చారట, తమవాడు మా అమ్మాయిని ఇష్టపడుతున్నాడు కాబట్టి ఓ పదివేలు కన్సెషన్ ఇస్తారట! బావుంది కదూ?"

"అతనేమంటాడు?"

"మా అమ్మాయిని ప్రేమిస్తున్నాడట, తల్లిదండ్రుల్ని మాత్రం కట్నం విషయంలో ఎదిరించలేడట!"

"అంటే, సింపుల్‌గా చెప్పాలంటే నలభైవేలు కట్నం రెడీ చేసుకోమని పరోక్షంగా చెప్పాడు. అంతేగా?"

"అక్షరాలా అంతే."

"ఒక విషయం చెప్పండి. మీ చెల్లిలికి ఆ అబ్బాయిని చేసుకోవడం ఇష్టమేనా?"

"పెళ్ళి చేస్తామంటే ఎందుకిష్టం వుండదు? అదేం మనిషి కాదా?"

దినకర్ సాలోచనగా చూశాడు.

"విశాలాక్షిగారూ, ఒక మాట చెబుతాను. మీరేమీ అనుకోరు కదూ?" అన్నాడు సందేహంగా.

"భలేవారే! అంత అనుకోవలసిన మాట మీరేమంటారు?"



# కబీర్ బేడి మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు

చిత్ర పరిశ్రమలో నీతి— నియమాలు, సంఘం కట్టుబాట్లు వుండవు. అక్రమ సంబంధాలు, రెండో— మూడో పెళ్ళిళ్లు జరగడం సహజమే. మరి కబీర్ బేడీ కూడా అదే దారిన నడిస్తే తప్పేమిటి?

కామసూత్ర కన్య పూజా తండ్రి— నగ్నంగా పరుగెత్తిన ప్రతిమభర్త— కబీర్ బేడీ జనవరి ఏడున టాటాకే ఎన్. ములగాంకర్ మనమరాలు నిక్కీ విజయకర్‌ను పెళ్ళి చేసుకున్నాడు. గత సం:గా వాళ్ళిద్దరి ప్రేమ సాగుతూనే వుంది.

విచిత్రం ఏమిటంటే ఈ పెళ్ళికి కబీర్ బేడీ భార్య, కూతుర, కొడుకు, తండ్రితో పాటు సమస్త బంధుమిత్రులు వచ్చారు..

"మీ చెల్లెలి పెళ్ళికి కావలసింది నలభైవేలు కదా! ఆ డబ్బు నేనిస్తాను."

"మీరా!" ఆశ్చర్యంగా చూసింది విశాలాక్షి.

"ఏం? నా దగ్గర నలభైవేలున్నాయంటే మీకు నమ్మకం లేదా?"

"జోక్ చేయకండి సార్! మీరు ఫైనాన్స్ బిజినెస్ ఎప్పట్నించి మొదలెట్టారు?" అందామె.

"ఫైనాన్స్ బిజినెస్ కాదు, నిజంగా ఇస్తాను."

"కానీ....," మొదటిసారి అతని మాట సీరియస్‌గా తీసుకుంటున్నట్టు కనిపించిందామె.

"నాకు వడ్డీ కూడా అవసరం లేదు. మీరు తీర్చగలిగిన రోజునే తీర్చండి. కానీ, మీ చెల్లిలి పెళ్ళికి కావలసిన డబ్బు నేనిస్తాను," అన్నాడు దినకర్.

"నో నో! మీరిస్తే మాత్రం నేనెలా తీసుకుంటాను?"

"ఎందుకు తీసుకోగూడదు? తొందరపడక్కర్లేదు. ఆలోచించే చెప్పండి. నా దగ్గర యాభైవేల దాకా డబ్బుంది. ఆ డబ్బు ఎప్పుడు కావాలన్నా, మీరు తీసుకోవచ్చు. ఎవరికీ పనికిరాని డబ్బు. మీకు పనికొస్తుందంటే అంతకన్నా కావస్సిందేముంటుంది? ఎందుకలా సందేహంగా చూస్తున్నారు విశాలాక్షిగారూ? ఆఫ్టరాల్ రెండు కాళ్ళు లేని ఓ గుమస్తా దగ్గర అంత క్యాష్ ఎలా వుందని కదూ మీరు ఆశ్చర్యపోతున్నారు?"

"కాదు కాదు, అది కాదు..."

"మీరడక్కపోయినా నేను చెబుతాను. పదిహేనేళ్ళ క్రితం బస్సు యాక్సిడెంట్లో మా నాన్నగారూ, మా అన్నగారూ, వదినగారూ, ఒక అక్కా అంతా పోయారు. నేను మాత్రం కాళ్లు పోగొట్టుకుని ప్రాణాల్తో బయటపడ్డాను. మా అమ్మ తప్ప నాకెవరూ లేరు. సొంత ఇల్లొకటుంది. అది తప్ప వేరే ఆస్తిపాస్తులు కూడా లేవు. అయితే మా ఇద్దరి ఖర్చు అతిస్వల్పం. నాకొచ్చే జీతంలో నెల నెలా చాలా డబ్బు మిగుల్తుంది. అదే ఈ యాభైవేలు. పదేళ్ళుగా పేరుకున్న డబ్బు. ఈ డబ్బుతో మా అమ్మ తనకు రాబోయే కోడలికి నగలు చేయిస్తానని కలలు గంటుంది."

"అయితే మీరు..."

అతను విషాదంగా చూశాడు. "నేను పెళ్ళి చేసుకుని ఏ ఆడపిల్ల జీవితాన్ని నాశనం చేయమంటారు? అసలు నన్ను పెళ్ళి చేసుకోవడానికి ఎవరు ముందుకొస్తారు? మీ చెల్లెలి పెళ్ళి ఈ డబ్బుతో జరిగితే మా అమ్మ ఆశ ప్రకారం ఒక పెళ్ళికి ఈ డబ్బు ఉపయోగపడుతుంది. ఆ డబ్బుకు సార్థకతా చేకూరుతుంది. కాదనకండి విశాలాక్షిగారూ. ఇది నేను మీకు చేస్తున్న సహాయం కాదు. మీరే నాకు చేస్తున్న సహాయం."

విశాలాక్షి అతని వంక ఒక అద్భుతమైన వ్యక్తిని చూస్తున్నట్టుగా చూసింది.

"దినకర్‌గారూ! మీది నిజంగా ఎంత గొప్ప మనసు! మీరిచ్చే ఈ డబ్బు తప్పకుండా తీసుకుంటాను. మీరు చెప్పిన ఆ మాట విని కూడా ఆ డబ్బు తీసుకోకపోతే మిమ్మల్ని అవమానించినట్టే అవతుంది. మీ ఇష్టప్రకారమే జరుగుతుంది దినకర్ గారూ! నా చెల్లెలి పెళ్ళి ఈ డబ్బుతోనే జరుగుతుంది," అంది.

★ ☆ ✪ ☆

విశాలాక్షి చెల్లెలి పెళ్ళి జరిగి వారం రోజులు గడిచిపోయాయి.

"దినకర్‌గారూ, మీకో తమాషా చెప్పనా?" అందామె.

"ఏమిటి?" అడిగాడతను.

"మా చెల్లెలి పెళ్ళి జరిగిందా? నాక్కూడా ఓ పెళ్ళికొడుకు తయారై వచ్చాడు."

"ఎవరు?"

"ఇంకెవరు? మా మేనత్తకొడుకు. తను

కోరినంత కట్నం తన కొడుక్కిరాదని మా మేనత్త గ్రహించేసింది. నాకు ఉద్యోగం వచ్చింది కాబట్టి ఒకేసారి కట్నం డబ్బు రాబట్టడం కంటే నెలనెలా నాకొచ్చే జీతం స్వాహా చేయడం లాభసాటిగా వుంటుందని లెక్క వేసింది. ఇంతలోనే యాభైవేలు ఖర్చుపెట్టి నేను మా చెల్లెలి పెళ్ళి చేసేనరికి ఎక్కడో నేను బోలెడు డబ్బు దాచిపెట్టానని వూహించేసింది. దాంతో తన కొడుకుని ముస్తాబు చేసుకొచ్చి నిన్న మా ఇంట్లో దిగబడింది. అది చూసి మానాన్న మహా నంబరపడిపోయాడను కోండి. అయితే నేను మాత్రం వూరుకోలేదు. వచ్చిన దారినే వాళ్ళని బయటికి నడవమన్నాను."

"అలా ఎందుకు చేశారు?"

"ఎందుకేమిటండీ? మా నాన్న తన కాళ్ళా వేళ్ళావడి బతిమాలినప్పుడు అటకెక్కి కూర్చున్న మనిషి ఈ రోజు డబ్బు కక్కుర్తితో వస్తే తన్ని తగలెయ్యక నెత్తినెక్కించుకోమంటారా?"

"విశాలాక్షిగారూ! మీరు చేసిన పని అంత మంచిది కాదని నాకనిపిస్తోంది."

"అదేమిటి?"

"ఆలోచించండి. ప్రతి మనిషికీ జీవితంలో ఒకతోడు అవసరం."

"అలాగా! అయితే అదే ప్రశ్న మిమ్మల్ని అడుగుతాను. మీకు జీవితంలో అలాంటి తోడు అవసరం లేదా?"

"కానీ, నేను..."

"మీరు మాట్లాడవద్దు. జీవితంలో మనిషికి తోడుతోపాటు ప్రేమ కూడా అవసరం. మీరు వికలాంగులు కాబట్టి మీ భార్య మిమ్మల్ని ప్రేమించదనే భయంతోనే మీరు పెళ్ళి కాదనుకున్నారు. అవునా?"

దినకర్ ఏదో అనబోయాడు.

"ఒక్క నిమిషం. ఇప్పుడే వస్తాను," అంటూ విశాలాక్షి లేచి జయానంద్ గదిలోకి వెళ్ళింది.

"కూర్చోండి," నవ్వుతూ అన్నాడు జయానంద్.

"పరవాలేదు సార్, చెప్పండి."

మీరు కూర్చుంటేగానీ నేను చెప్పలేను, అన్నాడు.

విశాలాక్షి కూర్చుంది.

జయానంద్ ఒకసారి గొంతు సవరించుకున్నాడు.

"విశాలాక్షి గారూ! నేను చెప్పాలనుకున్నది చెప్పడానికి ముందు ఒక చిన్న కథ మీకు చెప్పాలి. నాకు ఒక చెల్లెలుండేది. అది కూడా మీలాగే చిన్నప్పుడు పోలియోతో వికలాం



## కూతురి రొమాన్స్‌ని తల్లి చూస్తుందా?

అయేష జుల్కా సెట్‌పై వున్నపుడు తల్లిని కూడా తనతో పాటు వుండమని అంటుందట. కాని స్నేహప్రభ జుల్కాకి మాత్రం తన కూతురు రొమాంటిక్ సీన్స్‌లో నటిస్తున్నప్పుడు మాత్రం తను అక్కడ్నించి తప్పుకుంటుందట. ఆయేష మాత్రం ఆ సీన్స్‌లో నటిస్తున్నపుడు తల్లి అక్కడ వుండి తన నటనలో ఏమైన లోటు పాటు వుంటే చెప్పమని అంటుంది.

ఎంతైనా తల్లి కదా— కూతురు రొమాన్స్ చేస్తుంటే ఎలా చూడగలదు?

గురాలైంది. అయితే తనకు మీలా ఆత్మస్థైర్యం కానీ, జీవితంతో పోరాడగల శక్తిగానీ వుండేది కాదు. ఆమె వికలాంగురాలనే మిషతో ప్రతి ఒక్కరూ ఆమెను అసహ్యించుకునేవారు. చివరికి ఆ ఒంటరితనం భరించలేక ఒకరోజు ఆత్మహత్య చేసుకుంది," ఆగాడు. అతని కళ్ళలో ఆనాటి జ్ఞాపకాలకు సంబంధించిన నీలినీడలేవో కదలాడుతున్నాయి.

విశాలాక్షి వింటోంది.

అతను మళ్ళీ చెప్పనారంభించాడు. "నా చెల్లెలు ఆత్మహత్య చేసుకున్న రోజు నుంచీ నేను ఆలోచిస్తున్నాను. మనిషికి జీవితంలో ప్రేమ అనేది చాలా అవసరం. అందులోనూ చిన్న వయసులోనే వికలాంగులైన వారికి అలాంటి ప్రేమ చాలా అవసరం. అది లేకపోతే మనిషి ప్రాణాలు తీసుకోవడానికి కూడా వెనుకాడడు. అందుకే నేనొక నిర్ణయం తీసుకున్నాను. నేను పెళ్ళి చేసుకుంటే ఒక వికలాంగురాలిని పెళ్ళి చేసుకోవాలి. ఆ అవకాశం మీరిస్తారా అనడగడానికే మిమ్మల్ని పిలిచాను," అన్నాడు.

విశాలాక్షి ఉలిక్కపడి, "సార్!" అంది.

"ఏం విశాలాక్షిగారూ? మిమ్మల్ని నేను పెళ్ళి చేసుకోవడానికి నేను తగనా? నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను."

విశాలాక్షి కొద్ది క్షణాలు నిశ్చేష్టురాలైనట్టుగా కూర్చుండిపోయిందల్లా నెమ్మదిగా తల పైకెత్తింది.

ఆమె పెదవుల మీద ఒక శుష్కదరహాసం తాండవమాడుతోంది.

"సార్! మొన్నటి వరకూ మా నాన్న నేను వికలాంగురాలిని కాబట్టి పెళ్ళి చేయలేక నరకయాతన అనుభవించాడు. ఇప్పుడు నేను వద్దనుకున్నా నాకు పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. ఎంత విచిత్రం! ఈ రెండు రోజులుగా ఇది రెండవ సంబంధం,"

జయానంద్ ఏదో అనబోయాడు.

విశాలాక్షి అతన్ని చెప్పనివ్వలేదు.

"మీరన్నది అక్షరాలా నిజం సార్! ఈ లోకంలో అన్ని అవయవాలూ సవ్యంగా వున్న మనిషిని ప్రేమించడానికే మనమలకు తీరిక లేదు. ఇక వికలాంగులకు ప్రేమ ఎక్కడ దొరుకుతుంది? వికలాంగులకు నిజంగా జీవితంలో కావలసింది ప్రేమే సార్! కానీ, అది మీరనుకుంటున్న ప్రేమ కాదు. ఒక మనిషికి మనిషిగా దొరకాల్సిన ప్రేమ. ఒక వికలాంగుడు అలాంటి ప్రేమకోసం ఎంతగా పరితపించి పోతాడో నాకు అనుభవపూర్వకంగా తెలుసు."

ఆమె వాగ్ధాటికి జయానంద్ విస్తుపోయి వింటున్నాడు.

"నిజమే! నాకు ప్రేమ అవసరం వుంది. అలాంటి ప్రేమ నాకందించడానికి ముందుకొస్తున్న మీరు నిజంగా చాలా గొప్పవాళ్ళు! ఆదర్శప్రాయులు! కానీ, మీరందించాలనుకున్న ప్రేమ స్వీకరించడానికి నేను సిద్ధంగా లేను," అందామె.

జయానంద్ అప్రతిభుడై, "ఎంచేత?" అన్నాడు.

"ఎంచేతనంటే దప్పిక గొన్నవాడి దాహం దప్పిగొన్నవాడే అర్థం చేసుకోగలడు. ఒకరి ప్రేమ అవసరం నాకుండవచ్చు. కానీ, నా ప్రేమ అవసరం మరొకరికుంది. ఆ అవసరం వున్న మనిషి మీరు కాదు. ఆ వ్యక్తి బయట వున్నాడు. అతనెవరో ఈ పాటికి మీరర్థం చేసుకునే వుంటారు. మీ మాట మన్నించలేక పోతున్నందుకు క్షమించండి. నేను ఆ మనిషి కోసమే వెళ్తున్నాను. సెలవు," అంటూ కుర్చీలోంచి లేచి బయటికి నడిచింది.

"విశాలాక్షీ, ఒక్క నిమిషం."

ఆమె ఆగి వెనక్కి తిరిగింది.

"ప్రేమకు అర్థం తెలియజేసినందుకు కృతజ్ఞుడ్ని," అన్నాడతను.

●